# ఇందిర

- పి. సత్యవతి

మునిమాపు చీకట్లు చూస్తూండగానే ముదిరి పోయినా బిడ్డ ఇంటికి రాలేదు. అప్పుడే ఇంటికొచ్చిన ఆదిలక్ష్మికి వళ్ళు విరిగి పోయినట్లుగా వుంది. వుండదా మరి!! నాలుగొద్దుల నుండీ ఒకటే పిండి కొట్టుడు...

డబ్బు గలోళ్లకు పండుగలు పబ్బాలు ఎప్పటి నంది బాగానే జర్గుతున్నాయ్- ఇళ్ళు కడుక్కోడాలు - ముగ్గులేసుకుంటాలు - అరిసెలొండుకుంటాలు - అల్లుళ్ళకు కూతుళ్ళకు బట్టలు కొనడాలు - గట్లనే తన బోటాలకు పిండి కొట్టడాలు - ఇల్లు కడిగి పెట్టడాలు - బూజు దులపడాలు - ఒళ్ళిరిగిపోడాలు - ఇంటికి రాంగనే జరింత చాయ్ కాచిచ్చి - 'ఏన్నీళ్ళతో చేతులకు కాపడం పెడతది బిడ్డ - ఇంత అన్నం కూడా వండి వారుస్తది. ఈసీల ఎక్కడ పనక్కడ్నే వుండె రాత్రి సంటేది తడిపేసిన బట్టలు కూడ కంపు కొట్టుకుంట ఆమైన్నే పడున్నాయి.

అమ్మగారిల్లకాడ టీ.వి.గాని సూడబోయిందా ఏం? అట్లబోతే పెల్లెల్ని సంక వేసుకుని బోయేది గదా! సింకులు గాడ్ని కూడ ఇడిసి బెట్టిపాయె- ప్రక్కింటి అవ్వకాడ సంటేది ఎక్కులు బెట్టి ఏడుస్తోంది.

"ఇంద్ర గెక్కడ కెల్లిందవ్వా!" అడిగిందిఆదిలక్ష్మి ప్రక్కింటి అవ్వని.

"నాకే మెరుకమ్మా పొద్దునంగ సంటేదాన్ని నాకాడ బెట్టి పోయింది. కుసిన్ని పాలైనా లేవు - బిడ్డ ఒకటే ఏడుపు"

నొళ్ళంతా ఒకటే సలుపు ఆదిలక్ష్మికి. ముందు ఇందిర లేనందుకు కోపం - ఆపైన చీకటిపడ్డా రానందుకు భయం - యాదగిరి రెండో ఆట సినిమా వదిలితేనే గాని ఇంటికి రాడు - వచ్చినా తిన్నగా రాడు - వచ్చి సరిగ్గా యింత తిని పడుకోడు - ప్రతిరాత్రి తిరగాలే - జాగారమే - ఇవ్వాళ తమా మజ్జిగన్నం తిని చంటిదాన్ని ప్రక్కనేసుకుని కంటి నిండా నిద్రపోవాలని ఆశ పడుతూ వచ్చింది. పొద్దుటేన్నుంచి కడగని గిన్నెలు, చంటి దాని బట్టలు, ఖాళీ బకెట్లు - కుండలు - పొయ్యిలో నిప్పే లేదు - బొటన వేలు చీకి చీకి ఎంకులుశోషకొచ్చి పాత చీర మీద పడి నిద్రపోయేదు. బిడ్డ ఏమైపాయె? అంత నీరసంలోనూ ఆదిలక్ష్మికి ఏడుపు వచ్చింది. ఆ కాలువ వొడ్డు గుడిసెల్లోని ఇందిరలంతా ఇళ్ళల్లోనే వున్నారు. తన ఇందిర మాత్రం లేదు - దాన్ని చూశామని గానీ ఎక్కడి కెళ్ళిందో తెలుసని గానీ ఎవరూ చెప్పలేదు - భూలక్ష్మి కూతురు ఇందిర, సెంద్రమ్మ కూతురు ఇందిర, దుర్గమ్మ కూతురు ఇందిర, చింతయ్య కూతురు ఇందిర - అందరింట్లోనే వుండె - మరి దీనికేమాయె! ఎవరైనా ఎత్తుకు పోయిన్రో ఏమో! పన్నెండేళ్ళ బిడ్డ - తండ్రిలాగ నలుపు కాదు - తనలాగ ఎరుపు - అందుకే యాదగిరికి అదంటే కోపం - ఎంకులు గాడిమీద ప్రేమ -

"ఇంద్ర కనపళ్ళేదు- యాడబోయిందో ఏమో - నీకేమన్న ఎరికెనా?" అడిగింది పన్నెండు గంటల వేళ ఇంటికొచ్చిన యాదగిరిని-


"నాకేమెరిక పొద్దునంగ బోతి - ఇప్పుడొస్తుంటి-" అన్నాడు చాలా సరసంగా.

"యాడ బోయుంటదంటావు?? ఎవరైనా ఎత్తుకెల్లిన్రంటావా?" ఏడుపు దిగమింగుకుంటూ అడిగింది -

"రాంగానే ఏడ్పు మొదలెట్టినావేంటి - పద పద - అన్నం పెట్టు - కడుపు మండుతున్నది - యాడికెళ్తదేం! రేపొద్దున్నొస్తదిలే- ఏ అమ్మగారింటన్న పడుకుందేమో - టీవి జూసుకుంట - మొగానికి అన్నం పెట్టకుండ నిలదీస్తవ్ - ఏం ఆడదానివంట"

పదిహేనేళ్ళవాడు నల్గొండ నించి వలస వచ్చి ఈ కాలువ వడ్డు పాకల్లో కాపురం పెట్టిన నాటి నుంచీ యాదగిరి స్వభావంలో మార్పు లేదు. అప్పుడొచ్చిన పది కుటుంబాల్లో ఏడెనిమిది మంది రిక్షాలు తొక్కేవాళ్ళే - ఇద్దరు ముగ్గురు యాదగిరి లాంటి వాళ్ళున్నా తక్కువ





'ఆనంద దీపావళి' చిత్రం: వెల్లటూరి పూర్ణానంద శర్మ

వాళ్ళు పెళ్ళాన్ని పిల్లల్ని మంచిగానే జూసుకుంటారు - చెవులకి రెండేసి తులాల గంటీలుతో నల్లపూసల్తో నిండు పదిహేను బంగారు గుళ్ళతో కాళ్ళకి వెండి కడియాల్తో వచ్చింది ఆదిలక్ష్మి. ఇప్పుడు చెవుల గంటీలు లేవు - కడియాలు లేవు - బంగారు గుళ్ళూ లేవు. భూలచ్చిమ కున్నాయి. చంద్రమ్మకీ వున్నాయి - సింతయ్య పెళ్ళానికీ వున్నాయి - భూలక్ష్మి తనలాగ పానినికి బోదు - ఏదో ఇస్కూల్లో ఆయా పని యిప్పించ్చిండు మొగుడు - అప్పుడిక్కడ కొచ్చినప్పుడు తమందరికీ కొత్తగా పెండ్లాయె - పిల్లలు కూడా ఆరేడు నెల్ల ఎడంల పుట్రిను

ఆడబిడ్డలందర్కీ ఇందిరలని పెట్టుకోవాలని మన సైంది - ఎందుకైందో అందరికీ ఎరికనె - తమ తల్లులంతా తమకి ఆ లక్ష్మి అని ఈ లక్ష్మి అని పేర్లు పెట్టుకుని 'లక్ష్మి' అని పిలిస్తే నిజంగా 'లక్ష్మి' పలుకుతుందని ఆశపడ్డారు. మరి తమ కళ్ళ నిండా కలలాయె - ఆ కలల మధ్యలో 'ఇందిర' అని పెట్టుకు న్నారు. ఇందిర్లందరికీ ఇప్పుడు పన్నెండేళ్ళొచ్చినాయి - భూలక్ష్మి కూతురు ఇందిర మాత్రం ఇస్కూలుకి పోతది - చంద్రమ్మ కూతురు తల్లితో పనికి పోతది. సింతయ్య కూతుర్ని ఆదేదో సినిమా అమ్మగారింట పనికి పెట్టిండు - తన కూతుర్కి ఇంట్లో పనే సరిపాయె- నలక బలపం పట్టంగానే ఎంకులు కడుపున పడె- ఆడు పుట్టేటలను తనకు జబ్బు జేసె. ఈ పిల్లే దిక్కైంది. వంటోళ్ళని సూసుకుంట - ఇంట్లో పని బయట పని జేసుకుంట - ఆరేళ్ళ ఇంద్ర సాయంలోనే - ఎంకులు తరువాత వంటేది పుట్టంగనే ఇంద్రకి ఇంటి పనంత పైన బడె- అయ్య రిక్షా తొక్కుతున్నా అమ్మకి కష్టపడక తప్పలేదు. అమ్మ బయటికెడితే ఇల్లు దిద్దుడంతా బిడ్డదే గద మరి - పన్నెండేళ్ళకే నానసాని అయింది బిడ్డ - ఇల్లూ డ్చుడు - నీళ్ళు తెచ్చుడు - బట్టలుతుకుడు - అన్నం వండుడు - పనంతా చేసుకొస్తది - బిడ్డ- ఎక్కడికి పోయినా వంటేదాన్ని నంకనేసుకుని, ఎంకులు గాడి చెయ్యి పట్టుకుని పోతది - వాళ్ళకదే తల్లి.

కాళ్ళు, జబ్బలు, తల మంటలు - పోట్ల- దయ్యంలా. పదిశేర్ల పిండి కొట్టింది. నాలుగు రోకళ్ళ పోటు - జల్లెడ పట్టుడు-

ప్రతి ఏటా అరిసెలు తింటూనే - కొట్టిన కూలి పెరిగిందని ఏడుస్తా వుంటారు అమ్మగార్లు - పట్టు సీరెల ధరలు పెరిగాయని కాదు - అర్థ రూపాయికి శేరు బియ్యం కొట్టి పెడితే అరిసెలు ఇంకా రుచిగా వుంటా యేమో మరి - ఐదు రూపాయిలంటే ఏడుపు - మరి తినకుండా వుండొచ్చుగా - తినాలి చనగ్గా తినాలి - జబ్బలు నలువులు పుట్టాలి - వొళ్ళు మంటలు పుట్టాలి - నడుములు విరగాలి - కానీ అర్థ రూపాయి రోజుల్లో అరిసెలు వండడం గురించి చెప్పి చెప్పి నానోతారు అమ్మగార్లు.

సంక్రాంతి పండగొస్తే ఓ యాభై రూపాయిలు దొరుకుతాయి - ఇంద్రకి రెండు పక్క పిన్నీసులు - తనకి గాజులు - ఎంకులుకి సెడ్డీలు - వంటేదానికి ఒక టోపీ - ఇవ్వన్నీ కొనుక్కోవచ్చని-

రేపొద్దున్నే నెళ్ళాలంట - నీళ్ళు కాచాలట- అమ్మ గార్లు అమ్మాయిగార్లు - అబ్బాయిగార్లు తలంట్లు పోసు కుంటారు - భోగిమంటలేస్తారు-

వాళ్ళకన్నీ అందించుకుంట - అక్కడుండాలి. ఇంద్ర ఏమాయె! యాడికి బోయింది బిడ్డ!

యాదగిరి అప్పుడే గుర్క బెడుతుండు- పగలంత రాత్రంత రిక్షా తొక్కుడు - ఆ పైన సారా తాగుడు - పెళ్ళాన్ని తిట్టుడు - మరీ కోపం వస్తే తన్నుడు- ఇదిగో ఇలాగ గుర్క పెట్టి నిద్ర - ఇన్నాళ్ళనందీ ఇదే దినచర్య-

"బిడ్డ గురించి కదిలించి అతనిచేత దెబ్బలు తినే ఓపిక యివ్వాళ లేదు" అనుకుని నోర్మూసుకుని పడు కుంది ఆదిలక్ష్మి-

తెల్లవారి పనికి పోతూ "బిడ్డ సంగతి కనుక్కుంటవా లేదా?" అని యాదగిరిని ఓసారి హెచ్చరించింది.

దినమాయె - రెండు దినాలాయె - మూడాయె - ఇంద్ర జాడలేదు - పోలీసు రిపోర్టిన్నమంటే యాదగిరి వినడం లేదు - ఇంద్ర లేకుంటే పొయ్యిలో పిల్లి లేదు - వంటేదాని కంటికి కునుకు లేదు - ఎంకులుకి స్నానం లేదు - ముక్కు, జుత్తూ అంటలు కట్టాయి వాడికి-

కనుము పండగనాడు అమ్మగారిళ్ళల్లో కోళ్ళు కోసు కుంటున్న వేళ - కంటికి కడివెడుగా ఏడ్చి

"నువ్వు పోలీసులకి చెబుతవా! నన్నెళ్ళమంటవా?" అని నిలదీసింది ఆదిలక్ష్మి - మొగుణ్ణి-

యాదగిరి ఆదిలక్ష్మి మొహంలోకి నిదానంగా చూసి బీడీ వెలిగించేడు -

"రెండు నెల్లనాడు ఎంకులు గాడికి వారం రోజులు జరం వచ్చింది - డాక్టరు దగ్గర మందులు నేనిప్పించినా నువ్విప్పించినవా? ఎంతైందనుకున్నవ్!" అన్నాడు-

ఆదిలక్ష్మికి అర్థం కాలేదు-

"వందైంది - అప్పు జేసిన్ను - మొన్న వంటేదాని బంక ఇరోసనాలకైంతైందనుకుంటున్నావు? మాట యాభై రూపాయిలు - రెండు నెల్ల కిందట నీ పెళ్లి బావా వచ్చిను యాదున్నదా? కోడి కోసినవా లేదా? రెండొద్దులుండి ఎల్లిన్రా - రవికెట్టినవా లేదా? వంద రూపా యిలు - ఈ కర్సంతా ఎవడిచ్చిన సొమ్మనుకున్నవ్- అంతా అప్పే- ఐదొందలు - ఎవరు తీరుస్తరనుకున్నవ్!" యాద గిరి గస్సు గస్సున బీడీ పొగ వదులుతూ చాలా నాట కీయంగా చెబుతున్నాడు-

"వంటేదాన్ని ఇరోసనాలని అమ్మగార్నడిగినా జీతంల వంద తెచ్చిన - ఎంకులు గాడి జరానికి సంతులమ్మ గార్నడిగి నూటేభై తెచ్చి నీ చేతికిచ్చిన - మా పెల్లి వచ్చినప్పుడు నాకాడ దాసిన చిల్లరంత పోగేసి రయికె తెమ్మని నీకే వంద యిచ్చిన - ఇంకప్పెందుకయ్యింది అంతా అబద్దమే! ఇంతకీ ఇంద్ర మాటంటే అప్పల్పంగ తెందుకంట-"

"అదే సెబుతుంటే అడ్డు తగుల్తావు - నువ్వు యిచ్చిన పైసలేడబోయినయ్యో- నేనైతే సింతయ్య కాడ అప్పు జేసిన - రోజు రోజు సతాయిస్తుండు-"

"అందుకని-"

"అందుకని ఏలూరు రోడ్డు అమ్మగారి పిల్లలకి రిక్షా ఏస్తున్నాడు- ఆ అమ్మగారి అక్కగారి దగ్గర ఐదొందలు ఎడ్వాన్సు తీసుకుని ఇంద్రని అయిదారాబాద్

# బిస్మిల్లాఖాన్

నవ్వాయి వెన్నెలా! నవ్వాయి వెన్నెలా!!
గంగానది అలలు రిక్కించి వింటున్నది.
చంద్రరేఖ పగులు లోంచి
విశ్వాంతరాళం అవ్యక్త సందేశాలు పంపిస్తుంది.
ఎగిరే గాలిపటానికి
గాలి చేసిన గాయం లోంచి
గగనం రోదిస్తుంది.


వాడి ఊపిరి నిండా
భూగోళం కరిగి కరిగి
కన్నీరై
సెలయేరై
జలపాతమై దూకిన
నిశ్శబ్ద నాదం.
భూమ్మీద కాలు నిలవదు!
గులాబీలతో
రాళ్లను పగులగొడుతున్న
అపురూప శబ్దం.
రోప్ వేకు వేళ్లాడుతూ
లోయలపై చేసే
పచ్చ పచ్చని ప్రయాణం
భూమ్మీద కాళ్లు తడబడతాయి!
కర్ఫ్యూ వీధుల గుండా
గాలి గోపురాల, మినారుల
మూది మొనల్లాంటి శిఖరాలను
మొండి పరుస్తూ వీచే
స్పందనల సుడిగాలి

షెట్టర్ల ముందు ఆరేసుకున్న
నిద్రరెప్పల మీద
అమ్మతాకిన కొనవేళ్ల స్పర్శ,
పెళ్లలుగా కూలిపడుతున్న
ఇరుకిరుకు సొరంగ మార్గంలో
తరతరాల పెనుగులాట!
ఒంటరి నావను
ఒడ్డుకు లాక్కుపోయే
జానపద బాణీల తాళ్లు,
క్షుద్ర జగత్తు పడక మీద
రోగి నుదురు నిమిరే
ఎండపొడల మలివెచ్చని లాలన.

రాగం బిడ్డా! అది రాగం!!
సముద్ర కెరటాలను
వెన్నెలలు నిలువునా కోయకముందే
బొట్లు బొట్లుగా రాలిపడే
సంధ్యా సంక్షోభ ధార.
నిద్ర పోతున్న
పసి పిల్లల ఉచ్ఛ్వాస నిశ్వాసాల్లో
మెత్తగా నినదించే
ఉపశ్రుతి.
పరిమళంలా వ్యాపించే
అలౌకిక స్థితి!

( గౌతమ్ ఘోష్‌కు కృతజ్ఞతలతో...)

- డా. ఎన్. గోపి



పనికి పంపేశాను - అప్పు తీర్చేశాక - అయిదు నెలలకి నీ బిడ్డ మళ్ళీ నీ దగ్గరికొస్తది - ఏసం కాలం సెలవులకి - ఇంక లొల్లిపెట్టక నోర్మూసుకో-"

ఆదిలక్ష్మి కుప్ప కూలిపోయింది-

"మూడు రోజుల సంది నెత్తి పగలకొట్టుకుంటూ వుంటే ఎందుకు చెప్పలా?" అని అరిచింది-

"నా యిష్టం - చెప్పలేదు - ఏం చేస్తావిప్పుడు?" అవును - ఏం చేస్తుందిప్పుడు? ఏం చేయగలదిప్పుడు? ఆదిలక్ష్మి కళ్ళు కట్టలు తెంచుకున్నాయి-

"బిడ్డని తాకట్టు పెట్టినవయ్యా! ఎంత మంచి నాయనవు - రేప్పొద్దున నన్ను కూడా అమ్ముకుంటవు - నాను చెప్పకుండా ఎంత పన్జేసినవయ్యా-"

"తాకట్టు పెట్టిన్నా?- మరి సింతయ్య మాటో తన బిడ్డని సినిమా అమ్మగారింట్లో వుంచ లేదా? అది తాకట్టా - నెలకి రెండొందలు తెచ్చుకుంటున్నాడూ" యాదగిరితో వాదన పెట్టుకోడం ఎంత భయంకరమో ఆది లక్ష్మికి తెలుసు-

పయిట సెంగు నోట్లో కుక్కుకుని ఏడుస్తోంది ఆది లక్ష్మి- "ఎందుకట్ల ఏడుస్తవు? పాణాలు పోయినట్టు- బిడ్డ అక్కడనే సుఖం గుంటది- పొద్దున్న నాస్తా - మధ్యాహ్నం అన్నం - రెండు పూట్ల చాయ్ - వాళ్ళ పిల్లల్తో పాటు చిరుతిండి - సాయంతరం టి.వి. - కావల్సినన్ని పాత చొక్కాలిస్తారు - తీవరమాయేగట్ల? ఇక్కడ కంటే అక్కడే మంచి గుంటది దానికి - ఊర్కో నేడ్వమాక-" అన్నాడు యాదగిరి - గుప్పు గుప్పున పొగ వదులుతూ- "ఆ మాయంతా నాకు తెల్వులేవయ్యా - ప్రొద్దున్న నాస్తా ఏమిస్తరో - పిల్లల్తో పాటు చిరుతిళ్ళు ఏం పెడతరో - నిన్నటి వన్నీ ఫ్రిజ్‌లో పెట్టి తినగా తినగా మిగిలినయ్యన్నీ యిస్తరు - చిరు తిళ్ళు పళ్ళాల్లో వదిలేసిన య్యన్నీ పోగు చేసిస్తరు - టి.వి.లు చూడనిస్తరా? కమురుకుంటరు - పదేళ్ళ పోరి తోటి యాభై ఏళ్ళ దాని పని చేయిస్తరు - ఆళ్ళిచ్చే వంద రూపాయిలకు నాలుగు రెట్లు పని చేయిస్తరు- నేను పెట్టలేకనా ఊర్కుంటిని? అమ్మగార్లంతా ఎప్పటి సందో అడుగుతుంటే-"

అబ్బో నువ్వు కూసోపెట్టి పోషిస్తున్నవు కదా మళ్ళీ దాని చేత ఎంత చాకిరీ చేయిస్తున్నవు? ఉచ్చ గుడ్డలుతికిస్తున్నవ్- అన్నం వండిస్తున్నవ్ - బిడ్డల సాపనంత దానిదే మళ్ళా - నువ్వేమన్నా కూకోబెడతన్నావా అంట - అక్కడైతే వంద రూపాయిలొస్తయ్ నువ్వేం యిస్తున్నవ్ - ఇంటెడు పని చేయించి-" ఈ సవాలుకి ఆదిలక్ష్మి దగ్గర జవాబు లేదు - అవును - సంటిది రాత్రి ఖరాబు చేసిన బట్టలన్నీ ఇంద్రే కాలవ కాడ ఉతుక్కొస్తది - సొయ్యిలో నిప్పురాజేసి అన్నం వండుతది- ఇల్లు జిమ్మి - నల్లకాన్నుంచి నీళ్ళు తెచ్చి గాబుల్ల పోస్తది - తనకన్న ఏడ్లేళ్ళు కాని పోస్తది -



చిత్రం: A. సుభాషిణి.

దీపసుందరి.

ఎంకుల్ని వంటిదాన్ని కనిపెట్టుకుమంటది - అది తన బిడ్డ కాదు - తనకి తల్లి - తానేమిస్తది- రాత్రి ఇంటికొచ్చి నాక వంటి దాన్ని ప్రక్కలో ఏసుకొని పడుకుంటే అటు ప్రక్క ఇంద్ర తన వడుం మీద సెయ్యేసి పడుకుంటది - కాళ్ల మీద ఎంకులు నిద్రపోతాడు-

ఆదిలక్ష్మికి ఏడుపొచ్చింది. బిడ్డని పనికి పెట్టే అవ్వ తీర్చిన దరిద్రం మీద కోపం వచ్చింది - ఆ అవ్వ చేసిన యాదగిరి మీద కోపం వచ్చింది. యాదగిరి అలవాట్ల మీద కోపం వచ్చింది- అన్నింటికన్నా ఎంత కష్టపడినా కడుపునిండని దారిద్ర్యం మీద కోపం వచ్చింది- 'ఇందిర' పేరు పెట్టుకుని మురిసిపోయిందే గాని ఒక్కనాడన్నా దానికి బలవం పుల్ల యిచ్చి రాసుకో పొమ్మందా, లేదు - తన వల్ల కాలేదు- ఇందిర లేని బండి తను లాగ లేదు. తను పనికి పోక పోతే కడుపునిండదు - ఆ మాట కొస్తే యాదగిరి తాగకపోయినా అతని సంపాదనతో కడుపులు నిండవు - రిక్షా కిరాయిలు పెంచినకొద్దీ ధరలు పెరుగు తాయి - ధరల పెరగుదల ఆపడం ఎవరి చేతా కాదు - అందుకే రిక్షాలు బేరం చేస్తారు. సిటీ బస్సులు ఎక్కు తారు - మరీ తక్కువ బేరానికి రిక్షా కట్ట లేకా, ఎక్కువ బేరాలు తగలక - అనుకున్న ఆదాయం రాదు - ఈ బతుకులింతే అనుకుని ఓ వారం రోజులు ఏడ్చి ఏడ్చి ఆ ఇద్దరు బిడ్డల పని తనే చేసుకుని పనికి పోవటం అలవాటు చేసుకుంది ఆదిలక్ష్మి. రోజులు గడిచిన కొద్దీ పన్నెండేళ్ళ తన బిడ్డ పెద్ద నాపసానిలా తనెంత ఆదుకున్నదీ అర్థం అయింది. ఆదిలక్ష్మికి - ఈ చిన్న గుడిసెలోనే ఇంత పనుంటే పట్టణంలో పిల్ల చేత ఎంత చేయిస్తున్నారో అని ప్రతి రోజూ తలచుకుని తలచుకుని ఏడ్చేది ఆదిలక్ష్మి-

ఆ వేళ సాయంత్రం పని నుంచి వచ్చి దిగులుగా వంటి దానికి తిండి తినిపిస్తున్న వేళ చింతయ్య ఇంట్లోంచి అరుపులు వినపడ్డాయి- ఆ గుడిసెల్లో కాస్త వున్న వాడు చింతయ్యే - అతని పెళ్ళాం వంటి మీద రెండు తులాల బంగారం - అతనింట్లో ఇత్తడి - స్టీలు గిన్నెలు వున్నాయి- ఎప్పుడయినా పదీ పరకా అప్పులు కూడా ఇస్తారు వాళ్ళు- అరుపులేమిటోనని వంటిదాన్ని అక్కడే గుండెలకి అద్దుకుని అటు పరిగెత్తింది ఆదిలక్ష్మి- చింతయ్య కూతురు ఇంటికొచ్చింది- బిడ్డ బాగా నలిగి పోయింది - సినిమా అమ్మగారింట్లో ఐదువందల రూపాయిలు పోయాయి- ఎలా పోయాయో ఎవరికీ తెలీదు - ఇందిర బుట్ట తీస్తే అందులో యాభై రూపాయిలు దొరికాయట- రెండు అంటించి తిట్టి వదిలిపెట్టేరు - అంతేకాదు పిల్లల ఆట వస్తువులు కూడా దొరికాయట - "దొంగ పిల్లతో ఏం పని చేయించు కుంటాం చెప్పు చింతయ్య !" అని అమ్మగారు బాధపడ్డారు

ఇంటికొచ్చి చింతయ్య ఇందిర్ని తెగ బాదేడు - భార్య అడ్డం పోయినా ఆగలేదు- అతని భార్య ఏడుస్తోంది - ఇందిర ఏడుస్తోంది- చింతయ్య చిందులు తొక్కుతున్నాడు-

ఆదిలక్ష్మికి పట్నాన తన బిడ్డ గుర్తొచ్చింది- ఎక్కడ అయిదరాబాదు? ఎక్కడి బెజవాడ? బిడ్డను ఓసారి పిలుకొని వస్తేని - "ఎంత పని చేసినావయ్యా" అని మళ్ళీ యాదగిర్ని తిట్టింది ఆదిలక్ష్మి- ఈ మధ్య వంటిదానికి బంక విరేచనాలు పట్టుకున్నాయి - సరిగా చూసే వాళ్ళు లేక మట్టి తిని - మురికి నీళ్ళు తాగీనూ - ఎంకులు గాడి జుత్తు నిండా పేలు లుక లుకలాడు తున్నాయి - అంటలు గట్టిపోయింది జుత్తు-

ఏసంకాలం ఎప్పుడొస్తుంది - సెలవు ఎప్పుడొస్తాయి ఇందిర ఎప్పుడొస్తుంది అని కంట్లో వత్తులు వేసుకుని కూర్చుంది ఆదిలక్ష్మి-

ఆరోజు సాయంత్రం-

రుతువు కాని రుతువులో ఆకాశం నిండా నల్ల మబ్బులు ముసురుకుని, కుంభ వృష్టి కురవడానికి సిద్ధంగా వుంది. వంటిది వంక దిగక ఆదిలక్ష్మికి కాళ్ళూ చేతులూ ఆడడం లేదు - పొయ్యిలో కట్టెలు మండక మొరాయిస్తున్నయ్ - వర్షం వస్తే పొయ్యి తడుస్తుందని తొందరపడుతోంది ఆదిలక్ష్మి- అన్నం కుండ దించేస్తే చాలు- వర్షం వచ్చినా ఫర్వాలేదు- పిల్ల గుక్కపట్టి ఏడుస్తూనే వుంది - అప్పుడు వాకిట్లో నిలబడింది ఓ ఆకారం-

చిరిగిపోయి, మాసిపోయి, బొగ్గు గనిలో పని చేసి వచ్చిన దాని గౌనులాగా ఉన్న చాలీ చాలని గౌనుతో - మొన్న మొన్న గుండు చేయించుకుని ఇప్పుడిప్పుడే వస్తున్న గడ్డి పరకలాంటి జుత్తుతో పీక్కు పోయిన కళ్ళతో- లోతుకు పోయిన బుగ్గల్తో - చేతిలో చిన్న సంచితో నిలబడిపోయింది ఓ పిల్ల - పదినిమిదేళ్ళ పిల్ల-

"అమ్మా -" అని పిలిచింది-

"వెళ్ళమ్మా - ఎళ్ళు మాకే తినడానికి తిండి లేదు - నీకేం పెడతాం - మధ్యాహ్నం అన్నం కూడా లేదు - అమ్మ గార్లు అన్నాలు ఫ్రిజ్జల్లో దాచుకొని తింటం నేర్చారు" అని అరిచింది ఆదిలక్ష్మి-

"అమ్మా" అంది ఆ పిల్ల ఈ సారి ఏడుపు గొంతుతో "ఎల్లమంటే నీక్కాదే-" అని అక్కడ కొచ్చింది ఆదిలక్ష్మి. సంచి క్రింద పడేసి ఆదిలక్ష్మిని చుట్టుకుని బావురుమంది ఆ పిల్ల-

బారెడు వెడల్పు జడ - అంతంత లేసి కళ్ళు వస్తున్న వయస్సును సూచించే బుగ్గలు - కళ్ళనిండా ప్రేమ అలా అయిదు నెలల నాడు వెళ్ళిపోయిన ఇందిరేనా యిది??

అవును - ఇది ఇందిరే!!

"బిడ్డా!" అని ఒక్క అరుపు అరిచింది ఆదిలక్ష్మి.

"ఆళ్ళకి చెప్పకుండా పారిపోయొచ్చిన - అక్కడ్నుంచి ఎత్తుక్కుంట రాటానికి పది రోజులు పట్టింది - దిమ్మ దిరిగిన దమ్మా -" వెక్కులు పెడుతూ చెప్పింది ఇందిర.

"ఎలా వచ్చావు బిడ్డా? డబ్బులు దొంగిలించావా! వాళ్ళెట్ల చూసిన్రమ్మా నిన్ను- ఈ గుండేమిటి తల్లీ - ఈ గౌనేమిట్రా నాన్నా - అయ్యో నా బిడ్డా -" ఇవేవీ అనలేదు ఆదిలక్ష్మి-

'అమ్మా ఇంకెప్పుడూ నన్నెక్కడికీ పంపకమ్మా-' అని తల్లిని ప్రతిమిలాడ లేదు ఇందిర.

ఆ కాలవా, ఆ గుడిసే - తమ్ముడు, తల్లీ, చెల్లీ ఇవన్నీ మళ్ళీ తనకి దక్కినందుకు బిడ్డా, పోయిన ప్రాణం తిరిగొచ్చినందుకు తల్లీ, ఒకర్ని చుట్టుకొని ఒకరు తనివి తీరా ఏడ్చి ఏడ్చి తృప్తి పొందారు-

(ఈ కథ నీ కోసమే మైడియర్ "గర్ల్ చైల్డ్")